క్లుప్తంగా

శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం



పెదకూరపాడు : శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధమైంది. మండలంలోని అన్ని రామాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతారామ కల్యాణ మహోత్సవాలు 75త్యాళ్లూరులో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం పల్లకిలో విశ్వక్ సేనుల వారు సేనాధిపతిగా గ్రామ పురవీధుల్లో విహరించారు. రాత్రికి రామచంద్ర స్వామి వారు పెండ్లి కుమారునిగా పురవీధుల్లో గురప్రు వాహనంపై ఊరేగారు. అనంతరం గరుడసేవ గావించి సంతానార్థులకు గరుడ ప్రసాదం పంచారు. శనివారం రాత్రికి సీతమ్మవారు పెండ్లి కుమార్తెగా పురవీధుల్లో ఏనుగు వాహనంపై విహరించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం జరుగుతుంది.

సేవా దృక్పథంతో పనిచేయడం అభినందనీయం



సత్తెనపల్లి: సేవా దృక్పథంతో పనిచేయడం అభినందనీయమని దళిత నాయకుడు పెద్దింటి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో నాగార్జున కాలనీలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుంచి ఎంతోమంది అనాథ వృద్ధులను ఆదరించి అనాథ వృద్ధాశ్రమం ద్వారా ఆశ్రయం కల్పిస్తున్నారన్నారు. అంతే కాక గత రెండు సంవత్సరాల నుంచి ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, ఈ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ కొమ్మవరపు ఇంద్రసేనబాబు, రిషితలను అభినందించారు. కార్యక్రమంలో గర్నెపూడి సాల్మన్‌రాజ్, కూచిపూడి కృపారావు, సందేపోగు గాంధీ, దీపాల పరంధామయ్య, ముదిగొండ్ల ఈశ్వర్, బుల్లా రామారావు, పెద్దింటి లూకయ్య, పెద్దింటి శివ, చిలక అగస్టీన్ పాల్గొన్నారు.

డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు సత్కారం



అమరావతి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులును శనివారం భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కడప మానస ఇన్‌లోని మినీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పల్నాడు జిల్లా అమరావతికి చెందిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు స్థానిక సంస్థల సమస్యలపై జాతీయ స్థాయిలో పని చేయటం అభినందనీయమన్నారు. కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేసిన జాస్తి వీరాంజనేయులు రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకోవటం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఇంట్యాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కే చిన్నపరెడ్డి, డాక్టర్ సలీం బాషా, కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొత్తపు మునిరెడ్డి, మహమ్మద్ బాషా, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు పవన్‌కుమార్, పిల్ల కుమారస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి మజిలీకి దారేది..?

అంత్యక్రియలకు మాదల ఎస్సీ కాలనీ వాసుల అవస్థలు
- తరాలు మారినా వీడని సమస్య
- దారిలో ఇబ్బందికరంగా మారిన వాగు
- చిట్టడవిని తలపించేలా ముళ్ల చెట్లతో నిండిన వైనం

ముప్పాళ్ల: జీవితంలో ఆఖరి మజిలీకి అవస్థలు తప్పటం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్లయినా మనిషికి అవసరమైన కనీస అవసరాలు తీర్చటంలో పాలకులకు చిత్తశుద్ధి లేకపోగా, కనీసం చనిపోయిన తర్వాత శ్మశానానికి వెళ్లేందుకు అవసరమైన రహదారిని కూడా ఏర్పాటు చేయలేకపోతున్నారు. శ్మశానానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక అవస్థలు పడుతున్నారు మాదల ఎస్సీ కాలనీ వాసులు. మాదల గ్రామ పంచాయతీలో రెండు ఎస్సీ కాలనీల్లోను సుమారు 700కు పైగా కుటుంబాలు ఉన్నాయి. ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని శ్మశానానికి కేటాయించారు. కానీ రహదారి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. స్వర్గపురిలో భాగంగా శ్మశానానికి ప్రహరీగోడ, షెడ్డు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పట్టించుకోకపోవటంతో పిచ్చిమొక్కలతో నిండి చిట్టడవిని తలపించేలా తయారైంది. వర్షాకాలంలో శ్మశానానికి వెళ్లే దారిలో ఉన్న చిన్నపాటి వాగు దాటడం ఇబ్బందికరంగా మారింది. వర్షపు నీటితో పాటు పొలాల్లో ఉన్న నీరంతా వాగులోకి రావటంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఓట్ల కోసం సమస్యను తీరుస్తామని చెప్పటమే తప్ప దాని గురించి పట్టించుకునే వారే లేరని కాలనీవాసులు వాపోతున్నారు. శ్మశానానికి రహదారి తీరని సమస్యగా మిగిలిపోయిందని చెబుతున్నారు.

వర్షం వస్తే తిప్పలే

వేసవి కాలంలో అంత ఇబ్బంది లేకపోయినా, వర్షాకాలంలో మృతదేహాన్ని శ్మశానానికి తరలించటం కత్తిమీద సాములాగా ఉంటుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహంతో కూడిన చెక్కపెట్టెను రెండు కిలోమీటర్లు మోసుకుంటూ పోవాలని, తీరా దగ్గరకి వెళ్లాక వాగు నీటి ఉధృతి దాటుకొని వెళ్లటానికి పది మంది కలిస్తే తప్ప పెట్టెను దాటించలేమని వాపోతున్నారు. ఒక్కోసారి పెట్టె మోసే సమయంలో జారి పడి గాయాల పాలైన సందర్భాలూ లేక పోలేదు. వాగులో నీటి ఉధృతి మరింతగా ఉండి దాట లేని పరిస్థితి ఉంటే వాగు కట్టపైనే అంత్యక్రియలు పూర్తి చేయాల్సిన పరిస్థితి. కనీసం వాగుపై చప్టా నిర్మించినా తమ సమస్య తీరుతుందని కాలనీవాసులు కోరుతున్నారు.



మాదల ఎస్సీ కాలనీ శ్మశానం



ఇబ్బంది కరంగా మారిన వాగు

రెండు కిలోమీటర్లు పైగా నడవాలి



చనిపోయిన వాళ్లను శ్మశానంకు తీసుకుపోవాలంటే కనీసం రెండు కిలోమీటర్లు పైగా మోసుకుంటూ నడవాలి. అది ఒక ఎత్తయితే, వాగు దాటడం మరో సాహసం. నడుములోతు నీళ్లను దాటుకొని పోవాలి. పెట్టెను కనీసం పది మంది పట్టుకొని దాటాల్సి ఉంటుంది. శ్మశానం అంతా ముళ్ల కంపతో నిండి పోయింది. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదు.

– చింతపల్లి నాగమల్లేశ్వరరావు, మాదల ఎస్సీ కాలనీ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు

ఆ కొద్ది సేపు నరకయాతనే



చనిపోయిన వ్యక్తిని శ్మశానానికి తీసుకుపోవటం నరకయాతనే. ఎండాకాలం కూడా వాగు గుండా నీరు పారుతూనే ఉంటుంది. ఆ నీళ్లలో ఎలాగోలా మోసుకుపోతాం. కానీ, వానాకాలంలో వాగులో నీరు మనిషి ఎత్తుకు పైగా పారుతూ ఉంటుంది. అప్పుడు పెట్టెను చేతుల మీదే మోసుకుంటూ వాగు దాటుతాం. ఆ కొద్ది సేపు ఏం జరుగుతుందోననే భయం.

– బొద్దేటి రాజు, మాదల ఎస్సీ కాలనీ

మా గోడు పట్టించుకునే వారే లేరు



నాకు డెబ్బయి సంవత్సరాలు. మా తాతల నాటి నుంచి శ్మశానంకు రోడ్డు వేయాలని అందరినీ అడుగుతున్నాం. మా గోడు పట్టించుకునే వారే లేరు. ఎలక్షన్లు అప్పుడు గెలవగానే రోడ్డు వేస్తామని చెబుతారు. గెలిచాక పట్టించుకోరు. కనీసం మా కాలనీకి దగ్గర్లోనే కొంత స్థలం కేటాయించినా సమస్య తీరిద్ది.

– గేరా జ్ఞానయ్య, మాదల ఎస్సీ కాలనీ

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల

నకరికల్లు: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నట్లు సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి అన్నారు. గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో జీబీఆర్ హాస్పిటల్ నరసరావుపేట వారిచే మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గుండ్లపల్లి గ్రామంతో పాటు సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి స్వయంగా వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేసి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ఎంతో తృప్తి నిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల బాషా, ఎంపీటీసీ సభ్యులు రేమిడిచర్ల కాశీ, దాచేపల్లి అబ్దుల్, కొత్తపల్లి ప్రసాద్, గుత్తికొండ నన్నేసా, నకరికంటి కరిముల్లా, పాశం ముత్యాలరెడ్డి, పాశం పాపిరెడ్డి, పమ్మి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి
- ఘనంగా వాడవాడలా జగ్జీవన్‌రామ్ జయంతి



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి, నాయకులు



అమరావతి బస్టాప్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని, అంటరానితనం నిషేధమే లక్ష్యంగా ఆయన పని చేశారని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో, అమరావతి బస్టాప్ సెంటర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, పార్టీ ఎస్సీ విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకా జైపాల్ ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చలంచర్ల సాంబశివరావు, రమావత్ కోటేశ్వరరావు నాయక్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, గుజ్జర్లపూడి కృపారావు, నందిగామ యల్లమంద, చుక్కా మోషే, అచ్యుత శివప్రసాద్, తుమ్మల వెంకటేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి), వాకుమళ్ల చెంచిరెడ్డి, షేక్ జానీ, ఉల్లంగుల ప్రసాద్‌బాబు, కొణతం స్వాతి, హేమలత, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సామాజిక సమానత్వం కోసం పోరాడిన నేత

దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్‌రామ్ అని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని అమరావతి బస్టాప్ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాయకులు యెల్లినేడి రామస్వామి, మాజీ కౌన్సిలర్ బలిజేపల్లి సురేష్, కోమటినేని శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు ఉన్నారు.

బీసీ సంఘాల ఆధ్వర్యంలో...

బీసీ సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని పట్టణంలోని అమరావతి బస్టాప్ సెంటర్‌లో బీసీ సంఘం నాయకుడు పిక్కిలి శివ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గార్లపాటి ప్రభాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఆలేటి భూషణం, గరికపాటి బెన్నీ, చింకా అంకమ్మరావు, పులహరి బానోజీ, షేక్ చిన్న షరీఫ్, చావల వెంకటేశ్వర్లు, కొమ్మూరి అశోక్, ఎర్రగొర్ల శ్రీనివా'గుంటూరు గోవింద్, కుమ్మరి దస్తగిరి, మోదుగుల బాబ్జీ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం నిర్వహించారు. అనంతరం అమరావతి బస్టాప్ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్‌పాల్, పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి, నాయకులు షేక్ చాన్ బాషా, కొరబండి ఆంటోని, కోట ఆనంద్, మంగళ పూరి శంకర్, జెట్టి శేఖర్, సిద్దెల మోహన్‌రావు, కోటపాటి సాంబశివరావు, టి.రవితేజ, షేక్ సుభాని ఉన్నారు.

మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో...

దేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని పట్టణంలోని అమరావతి బస్టాప్ సెంటర్‌లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో వజ్రగిరి విజయవర్ధన్ మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి హిట్లర్ మాదిగ మాట్లాడారు. సీనియర్ నాయకులు పాలెపోగు రమేష్ మాదిగ, చిలక జాన్సన్ మాదిగ, చిలకా రమణయ్య మాదిగ, చింతపల్లి దేవదానం మాదిగ, కలపాల ప్రేమ్‌కుమార్ మాదిగ, అంకాళ్ళ ప్రభుదాస్ మాదిగ, కొడవటి దేవానంద్ మాదిగ, జిల్లెళ్ళ పాల్‌రాజ్, మాధంశెట్టి వేదాద్రి, జూపల్లి పాల్, తాళ్లూరి ఉదయ్ కుమార్ ఉన్నారు.

ఎండీఎస్ ఆధ్వర్యంలో...

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని మహాజన దళిత సమితి (ఎండీఎస్) ఆధ్వర్యంలో అమరావతి బస్టాప్ సెంటర్లో శనివారం నిర్వహించారు. ఎండీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దీపాల పరంధామయ్య అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి జమండ్లమూడి ప్రభాకర్, రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్దింటి నాగేశ్వరరావు, చిలకా రమణయ్య, ముదిగొండ ఈశ్వర్, బొడ్డు కోటి, సిద్దెల మోహన్‌రావు, రావెల విజయ్ కుమార్, గద్దల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్ మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు చిన్నం మణిబాబు, న్యాయవాదులు రాజవరపు నరసింహారావు, కళ్ళం వీరభాస్కర్‌రెడ్డి, సూరే వీరయ్య తదితరులు ఉన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పెదకూరపాడు : బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా కోశాధికారి కంచర్ల జాన్‌బాబు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పెదకూరపాడు, జలాలపురం, కాసిపాడు, లగడపాడు, పాటిబండ్ల, లింగంగుంట్ల, రామాపురం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఏఎస్‌పీ కార్యకర్తలు, నాయకులు పేతురు మాదిగ, దాసు మాదిగ, థామస్ మాదిగ, దాసుబాబు మాదిగ, దావీదు మాదిగ, సుధాకర్ మాదిగ, బుజ్జి మాదిగ, ఆదిత్య మాదిగ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు.

అమరావతిలో...

అమరావతి: దేశ మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మండల కేవీపీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి కే ఏషియా మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తోకల సూరిబాబు సీహెచ్ మురహరి, ఎడ్లూరి దాసు, కే డానియల్, బి.సూరిబాబు, వెంకటేశ్వరరావు, ఎస్కే రఫీ, ఎస్డీ మొహిద్దీన్, జి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని మండలలోని గ్రామాలలో శనివారం నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో స్టెల్లా యూత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సందెపోగు వెంకయ్య మాట్లాడారు. స్టెల్లా యూత్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, జ్యోతి కిరణ్ కుమార్, మహేష్, బంకా కృష్ణారావు, నాగేశ్వరరావు, ప్రదీప్, సాగర్‌బాబు, తుడుం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరులో...

క్రోసూరు: క్రోసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాల వద్ద శనివారం వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలకా దానయ్య అధ్యక్షతన దేశ మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, ఎస్సీ ఎస్టీ సెల్ పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ గార్లపాటి దాసు, గ్రామ సర్పంచ్ మల్లా వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెలది అప్పారావు, మేదర రోశయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రావు అని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కనుమూరి కోటేశ్వరరావు మాదిగ కొనియాడారు. మండలంలోని కోటనెమలిపురి ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రావు విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంద్రపాటి నాగేశ్వరరావు, మీసేల బాబు, దేగల అబ్రహం, దేవంగి శ్రీనివాసరావు, సంద్రపాటి బాబు, కంభంపాటి సులోమాన్ పాల్గొన్నారు.

ముప్పాళ్లలో...

ముప్పాళ్ల: మండలంలోని గోళ్లపాడు ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఎస్సీ కాలనీ వాసులు గద్దల క్రిష్టఫర్, గర్నెపూడి జోసఫ్, పరిమి అబ్రహం, నెహేమియా, కందుల మనోజ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుల ఆధ్వర్యంలో...



ఎండీఎస్ నాయకుల ఆధ్వర్యంలో...



అచ్చంపేటలో...



రాజుపాలెంలో...



ముప్పాళ్లలో...



బార్ అసోసియేషన్ కార్యాలయంలో...



పెదకూరపాడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



అమరావతి సీపీఎం కార్యాలయంలో...



క్రోసూరులో...



బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో...

వక్ఫ్ బిల్లును ప్రతి ముస్లిం వ్యతిరేకించాలి: ముస్లిం నాయకులు

క్రోసూరు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్క ముస్లిం గ్రామ స్థాయి నుంచి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ముస్తఫా శనివారం క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్లమెంట్‌లో ముస్లింలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం ఏక పక్షంగా వక్ఫ్ బిల్లు పాస్ చేసుకోవటాన్ని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయి ముస్లిం నాయకులు, మత పెద్దలు పాల్గొని ప్రసంగించారు. క్రోసూరు జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్ అధ్యక్షత వహించారు. మత పెద్ద జమాలుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల హక్కులను కాలరాసేందుకు వక్ఫ్ బిల్లు తీసుకొచ్చిందని, దీనిని ప్రతి ఒక్క ముస్లిం వ్యతిరేకించాలన్నారు. కమాల్‌బాషా మాట్లాడుతూ టీడీపీ ముస్లింలను ఓటు బ్యాంకుగా చూసిందని, దివంగత సీఎం వైఎస్సార్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లతో అండగా నిలిచారని, దానిని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగించారన్నారు. ముఫ్తి ఖలీల్, క్రోసూరు అధ్యక్షుడు షేక్ ఖాదర్, జిలాని, పాషా, షేక్ ఖాజా, సర్దార్, షేక్‌బాజి, ముస్తఫా, మస్తాన్‌వలి, షబ్బీర్, జానీబాషా, అన్వర్ బషీర బాబు, జానీ, ముస్తఫా, ఫైరోజ్, ముస్తాక్, మండల కన్వీనర్ అప్పారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిద్దాం

బయ్యావరం(క్రోసూరు): ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తూ అంతర పంటలు వేయటం ద్వారా రైతన్నలకు ఆదాయంతో పాటు భూమికి కావలసిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని బయ్యావరం సర్పంచ్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బయ్యావరం గ్రామ సచివాలయం వద్ద శనివారం ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 2025–26 సంవత్సరంలో ప్రతి రైతు భూమి, విస్తీర్ణం, పంటలు, పాడి పశువులు వివరాలను సిబ్బందికి తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో ప్రజల భాగస్వామ్యంతో అనుబంధ శాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి రైతు వారి భూమి మొత్తం విస్తీర్ణంలో(పీఎండీఎస్) నవధాన్యాల సాగు చేయాలన్నారు. ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయటం ద్వారా రైతుకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైతులు చేత ప్రకృతి వ్యవసాయ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కోటేశ్వరరావు, నారాయణ, వీవోఏ సామ్రాజ్యం, అన్నపూర్ణ, వీఏఏ సునీల, క్రోసూరు డివిజన్ మాస్టర్ ట్రైనర్ జయలక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జిలు, రైతులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయ ర్యాలీ